TIMES OF VARTHA (26-06-2025)MAD_times of varha main (13-2).qxd 6/26/2025 6:04 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ గురువారం, 26 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 333 పేజీలు 08 వెల : 6/-

## జూరాల ప్రాజెక్టు 13 గేట్లు ఎత్తివేత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



శ్రీశైలం జలాశయానికి 85 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. ఎగువ కర్ణాటక, మహారాష్ట్రలలో భారీగా వర్షాలు కురుస్తుండడంతో జూరాల జలాశయానికి 92వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. దీంతో జూరాల ప్రాజెక్టు 13 గేట్లను ఎత్తి 51 వేల 779 క్యూసెక్కుల నీటిని వదులుతుండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 32 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజి నుంచి 1334 క్యూసెక్కుల నీటిని దిగువ శ్రీశైలంకు వదులుతున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 885 అడుగులకు గాను 860.20 అడుగులకు నీరు చేరింది. 215 టిఎంసీలకు గాను ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 106 టిఎంసీల మేర నీరు నిల్వ ఉంది. ఎగువ రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాలలో వర్షాలు కురుస్తుండడంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# డెడ్‌లైన్.. సెప్టెంబర్ 30

- మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తిచేయాలి
- స్థానిక ఎన్నికలపై హైకోర్టు తీర్పు..
- మాజీ సర్పంచులకు అధికార కొనసాగింపు పిటిషన్ తిరస్కరణ
- రిజర్వేషన్లు తెలిచేందుకు 30 రోజుల గడువు
- ఆ తర్వాత ఎన్నికల ప్రక్రియను పూర్తికి 60 రోజుల సమయం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల పదవులకు మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేస్తూ తీర్పు వెల్లడించింది. ఎన్నికల నిర్వహణకు సెప్టెంబర్ 30 తుదిగడువుగా విధించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీ దేవి బుధవారం తీర్పునిచ్చారు. నల్లగొండ జిల్లా మల్లేపల్లి, కుర్మపల్లి తాజా మాజీ సర్పంచులు పార్వతి, శ్రీనివాస్, జనగాం జిల్లా కాంచనపల్లి తాజా మాజీ సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వేడ తాజా మాజీ సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల తాజా మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నిజయతీగూడెం తాజా మాజీ సర్పంచ్ మురళీధర్ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీరి తరఫు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు ఆమోదించింది. 'గ్రామ పంచాయతీల పదవీకాలం 2024, జనవరి 31తో ముగిసింది. రాజ్యాంగం ప్రకారం పదవీకాలం ముగిసేలోపే ఎన్నికలు నిర్వహించాలన్న దానిపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాలి. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. గత పాలకవర్గాల పదవీ కాలం పూర్తయి 14 నెలల కంటే ఎక్కువ సమయమే అయింది. ఈ ఆలస్యం సమర్థనీయమా? కాదా? అనే అంశంలోకి వెళ్లడం లేదు. వార్డుల విభజన, సర్పంచుల పదవులు, వాటికి రిజర్వేషన్ల వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం 20 రోజుల గడువు కావాలని కోరింది. తాము 30 రోజుల గడువు ఇస్తున్నాం. ఈ మేరకు అవి పూర్తి చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి వాటి వివరాలు నివేదించాలి. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం 60 రోజుల్లోగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు పూర్తి చేయాలి. ఎన్నికల నిర్వహణపై ఐదు దశల ప్రక్రియను పూర్తి చేసేందుకు కనీసం 20 రోజులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం. తామిచ్చే తీర్పు ప్రతి అందినప్పటి నుంచి 30 రోజుల గడువు రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నాం. ఎన్నికలు నిర్వహించేందుకు తేదీలపైనా రాష్ట్ర ప్రభుత్వం కూడా సమ్మతి చెప్పాలి. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ప్రక్రియ అంతా సెప్టెంబర్ 30నాటికి పూర్తి చేయాలి' అని తీర్పు వెల్లడించింది.

### విచారణ సమయంలో హైకోర్టు ప్రశ్న

స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు గత విచారణ సమయంలో ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయలేదని అడిగింది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన విచారణ సమయంలో ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయలేదని ఆరా తీసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను ఖరారు చేసి

మిగతా 6లో..



## నోబెల్ బహుమతిపై ట్రంప్ ఆకాంక్ష

### అమెరికా నుంచి అధికారికంగా ప్రతిపాదన..

### విరమించుకున్న ఉక్రెయిన్ సభ్యుడు..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

టీజీఎస్ఆర్టీసీలో 11 కార్మిక సంఘాలతో ఒకే జేఏసీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇప్పటి వరకు ఆర్టీసీలో వేర్వేరుగా రెండు జేఏసీలు ఉన్న విషయం తెలిసిందే. ఒకే జేఏసీగా ఏర్పడేందుకు అనుకూలంగా గతంలోని రెండు జేఏసీలను రద్దు చేసుకుంటున్నట్టు ఆయా సంఘాల నేతలు ప్రకటించారు. మంగళవారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అధ్యక్షతన 11 కార్మిక సంఘాల నేతల సమావేశం జరిగింది. ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్), టీఎమ్‌యూ (అశ్వత్థామరెడ్డి), టీఎమ్‌యూ (థామస్‌రెడ్డి), ఎస్‌డబ్ల్యూయూ, టీజేఎమ్‌యూ, ఎన్ఎమ్‌యూ, బీడబ్ల్యూయూ, బీకేయూ, కార్మిక సంఘ్, కార్మిక పరిషత్, ఎస్‌టీఎమ్‌యూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఒకే జేఏసీగా ఏర్పడాలని అన్ని సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయని ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు తెలిపారు. జేఏసీ విధివిధానాలపై చర్చించేందుకు జులై 2వ తేదీ మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. సంక్షోభాల్లో కూడా వేగంగా ఒప్పందాలు చేయించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారు. ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో పాత్ర ఉంది. ఆయన నాయకత్వాన్ని నోబెల్ ప్రైజ్‌తో గుర్తించాలి" అని కోరారు. ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య 12 రోజులపాటు సాగిన యుద్ధంలో కాల్పుల విరమణ కు ఆయన ఒప్పందం కుదిర్చారని చెబుతోంది. వాస్తవానికి యుద్ధం మధ్యలో దిగిన అమెరికా అధ్యక్షుడికి స్వదేశంతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఒత్తిడి తట్టుకోలేకే వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే.. సాధారణంగా నోబెల్ శాంతి బహుమతి కి ఆయా దేశాల జాతీయ పార్లమెంట్ సభ్యులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, ఇతరులు నామినేషన్లను సమర్పించవచ్చు.

మిగతా 6లో..

## ఢిల్లీలో అగ్నిప్రమాదం.. నలుగురు మృతి

న్యూఢిల్లీ : ఢిల్లీ రోహిణీ లోని రిథాలా ఏరియాలో ఐదంతస్తుల భవనంలో మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించి నలుగురు మృతి చెందారు. ముగ్గురు గాయపడ్డారు. రోహిణీ సెక్టార్ 5 ఏరియాలో ఈ భవనం ఉంది. 16 అగ్నిమాపక శకటాలు రంగం లోకి దిగి మంటలను ఆర్పడానికి ప్రయత్నించాయి. ఈ ప్రమాదానికి కారణం ఏమిటో తెలియదని, దీనిపై దర్యాప్తు చేస్తున్నామని ఢిల్లీ ఫైర్‌సర్వీస్ చీఫ్ అతుల్ గార్గ్ పేర్కొన్నారు. శిథిలాల్లో ఇంకా ఎవరైనా చిక్కుకున్నారేమో అని గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం 1.15 గంటల ప్రాంతంలో మొదటి అంతస్తు నుంచి మసిబారిన మూడు మృతదేహాలను వెలికి తీయగలిగారు.తరువాత మరో మృతదేహం లభ్యమైంది. బుధవారం ఉదయం 6 గంటలకు దిగువ అంతస్తుల్లో మంటలు అదుపు లోకి వచ్చాయని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. మూడు, పై అంతస్తుల్లో ఇంకా మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. భవనాన్ని చల్లదనం చేసే ప్రక్రియ కొనసాగుతోందని ఎడిఒ రాజేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ భవనానికి అగ్నిప్రమాద భద్రతా సర్టిఫికేట్ లేదని, ఏదైనా అత్యవసర సమయాల్లో ప్రజలను ఖాళీ చేయించే అవకాశం లేదని తెలిపారు.

## భారతీయుల కలలు మోసుకుని 'శుభా'రంభం

- నింగికెగిసిన డ్రాగన్.. 28 గంటల తర్వాత రోదసీ స్టేషన్‌కు
- ప్రధాని మోడీ సహ పలువురి హర్షం



ఫ్లోరిడా : భారత రోదసీ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా నలుగురు వ్యోమగాములను తీసుకుని డ్రాగన్ అంతరిక్ష నౌక రోదసీలోకి ప్రయాణం ఆరంభించింది. ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుండి బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఫాల్కన్ 9 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. దాదాపు 10 నిముషాల తర్వాత రాకెట్ నుండి డ్రాగన్ క్యాప్సుల్ విడిపోయి అంతరిక్ష స్టేషన్ దిశగా తన ప్రయాణం కొనసాగించింది. పలు అంతరాయాలు, జాప్యాల అనంతరం యాక్సిమ్ మిషన్ ప్రారంభమైంది. వాస్తవానికి మే 29నే ఈ ప్రయోగం జరగాల్సి వుంది. కానీ ఆరుసార్లు వాయిదాపడింది. బుధవారం కూడా ప్రయోగానికి కొద్ది నిముషాల ముందు సాఫ్ట్‌వేర్‌లో ఏదో సమస్య తలెత్తగా వెంటనే శాస్త్రవేత్తలు జోక్యం చేసుకుని సరిదిద్దడంతో ప్రయోగం సాఫీగా జరిగింది. దాదాపు 28గంటల ప్రయాణం అనంతరం వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్)కు చేరుకుంటారు. భారత కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 4.30గంటలకు అంతరిక్ష నౌక ఐఎస్ఎస్‌తో డ్రాగన్ క్యాప్సుల్ అనుసంధానమవుతుంది.

మిగతా 6లో..

## నేటి నుంచి బోనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



గ్రేటర్ హైదరాబాద్‌లో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా, అత్యంత వైభవంగా, ఇంటిల్లిపాది నిర్వహించుకునే ఆషాడమాస బోనాలు నేటి (జూన్ 26) నుంచి ప్రారం భం కానున్నాయి. జులై 24తో ముగియనున్నా యి. గ్రేటర్ వ్యాప్తంగా అత్యంత ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిహెచ్ఎంసికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. హైదరాబాద్ మహా నగరంలో ఇంటిల్లిపాది ఆనందోత్సాహాల మధ్య బోనాలను ఘనంగా నిర్వహించేందుకు ఇటు జీహెచ్ఎంసి, అటు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఏర్పాట్లు చేస్తున్నాయి. జీహెచ్ఎంసి సుమారు రూ. 20 కోట్లతో నగరంలోని అమ్మవారి ఆలయాలను విద్యుత్ కాంతులతో, పచ్చని తోరణాలు, పూల మాలలతో, రంగురంగుల అలంకరణలతో వైభవంగా అధికారులు తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు.


గోల్కొండ బోనంతో.. : గ్రేటర్ హైదరాబాద్‌లో గోల్కొండలోని అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో ఆషాడమాస బోనాల జాతర ప్రారంభమవుతంది. గోల్కొండలో మొదలై.. లాల్ దర్వాజ బోనాలతో నగరంలో బోనాల జాతరలు ముగుస్తాయి. నేడు గోల్కొడ అమ్మవారికి తొలిబోనం సమర్పించనున్నారు. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. నేటి నుంచి 29 తేదీ వరకు నాలుగు రోజులపాటు అమ్మవారి బోనాల జాతర అత్యంత కనుల పండువగా కొసాగుతుంది. వచ్చేనెల జులై 3వ తేది నుంచి 6వ తేది వరకు మరో నాలుగు రోజుల పాటు గోల్కొండలో అమ్మవారికి రెండో పూజతో స్థానికంగా బోనాలు పండుగ జరుపనున్నారు. వచ్చేనెల జులై 13న లష్కర్ (సికింద్రాబాద్) ఉజ్జయినీ మహాకాళీ బోనాల జాతర నిర్వహిస్తారు. జులై 24వ తేదిన గ్రేటర్‌లో బోనాలు ముగియనున్నాయి. హైదరాబాద్ లాల్ దర్వాజ బోనాల ఉత్సవాలు వచ్చే నెల 20వ తేదిన ప్రారంభమై 24వ తేదిన ముగియనున్నాయి. లాల్ దర్వాజ బోనాలతో బోనాల ఉత్సవాలు పూర్తిగా ముగిసినట్టుగా నగర ప్రజలు పాటిస్తూ వస్తున్నారు.

సీఎంకు ఆహ్వానం.. : సికింద్రాబాద్(లష్కర్) ఉజ్జయినీ బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులను ఈపాటికే ఆలయ ప్రతినిధులు, అధికారులు ఆహ్వానించారు. సిఎంతో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు గత సోమవారం నాడు ఆహ్వాన పత్రికలను అందజేశారు. సికింద్రాబాద్ బోనాలు జూలై 13, 2025న జరుగనున్నాయి.

# బనకచర్లను అడ్డుకుంటాం

- 30న ప్రజాభవన్‌లో పీపీటీ
- సత్వరమే సాగర్‌లో పూడికతీత
- ఆధునిక సాంకేతికతతో ఎస్ఎల్‌బీసీ పనులు
- నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులు
- పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగల్
- సమీక్షలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా చూడడమే తమ ముందున్న కర్తవ్యమని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ ప్రాంత ప్రయోజనాలు ఏ విధంగా దెబ్బ తింటాయో బలమైన వాదనలు వినిపించి ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలువరిస్తామన్నారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీలోని నీటిపారుదల శాఖ కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీ మహమ్మద్ అంజద్ హుస్సేన్, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. టన్నెల్ నిర్మాణాలలో అపారమైన అనుభవం కలిగిన ప్రముఖ సైనికాధికారులిద్దరిని నీటిపారుదల శాఖలోకి తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇటీవల రోహ్తాంగ్, జోజిలా టన్నెల్ నిర్మాణంలో పనిచేసిన ఇద్దరు అధికారులను వినియోగించుకునేందుకు నీటిపారుదల శాఖ కసరత్తు చేస్తున్నదన్నారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్-చీఫ్‌గా పనిచేసిన జనరల్ హార్బల్ సింగ్‌ను రాష్ట్ర నీటిపారుదల శాఖకు సలహాదారుడిగా నియమించనున్నట్టు చెప్పారు.

మిగతా 5లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
26-06-2025
2

## "స్పందించిన జిల్లా బాస్"

### వృద్ధురాలిని పరామర్శించిన కలెక్టర్

### మెరుగైన చికిత్స అందించాలని ఆదేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెర్కిట్ ప్రాంతానికి చెందిన బుజ్జమ్మ అనే వృద్ధురాలిని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బుజ్జమ్మను అంబులెన్స్ సిబ్బంది గమనించి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చేర్పించగా, ఆమెను ఆసుపత్రి వర్గాలు సరిగా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని పలువురు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో తక్షణమే స్పందించిన కలెక్టర్, వృద్ధురాలు బుజ్జమ్మకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జీజీహెచ్ ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. అయితే తమ స్వస్థలమైన పెర్కిట్ కు చేరువలో ఉన్న ఆర్మూర్ లో చికిత్స చేయించుకుంటానని బుజ్జమ్మ దూరపు బంధువులు చెప్పడంతో ఆమెను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఈ మేరకు కలెక్టర్ బుధవారం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బుజ్జమ్మను పరామర్శించారు. ఆమె కాలికి గాయం తీవ్రంగా ఉందని, మరింత మెరుగైన వైద్య సేవలు అవసరమని డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో బుజ్జమ్మను తిరిగి జీజీహెచ్ కు షిఫ్ట్ చేయాలని, పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన చికిత్స అందించాలని, అవసరమైతే హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుజ్జమ్మను వెంటన్నే జనరల్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు.

# 'కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు'

### చంద్రబాబుకు బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్ గా ఇచ్చిందే నువ్వు

### అసెంబ్లీలో ఆరు గ్యారంటీలు, హామీల అమలుపై చర్చించే సత్తా ఉందా

### సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫైర్

### మహిళలకు రూ.2,500 ఇవ్వాలని, పింఛన్లు పెంచాలని డిమాండ్

### కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి పోస్టు కార్డులు

టైమ్స్ అఫ్ వార్త - హైదరాబాద్ :






కెసిఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని, కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను అడిగితే తెలుస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్ పోరాడి తెలంగాణ సాధించారు కాబట్టే ఈరోజు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియాగాంధీ హామీ ఇచ్చిన మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వడంతో పాటు పింఛన్ల పెంపు హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో అబిడ్స్ జనరల్ పోస్ట్ ఆఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీకి పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ., ఏపీ సీఎం చంద్రబాబును పిలిచి ప్రజాభవన్ లో హైదరాబాద్ బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్ గా ఇచ్చిందే రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయబోరని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు పెట్టి ఆరు గ్యారంటీలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై చర్చించే సత్తా ఉందా అని నిలదీశారు. గ్యారంటీలపై, మహిళలకు, పింఛన్లు పొందే అవ్వాతాతలకు చేసిన మోసంపై చర్చిద్దామా అన్నారు. 2016లో అసలు పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు అనే ప్రస్తావనే లేదన్నారు. అబద్ధాలు ఆడటం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రి అన్న విషయం గుర్తించి హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించబోరన్నారు. పింఛన్లు పెంచాలని, మహిళలకు రూ.2,500 ఇవ్వాలని సోనియాగాంధీకి పోస్టు కార్డులు సోనియాగాంధీ ఎన్నికలకు ముందు తెలంగాణ వచ్చి హామీ ఇచ్చారు కాబట్టే ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోనియా గాంధీ హామీ ఇచ్చినట్టుగా మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వాలని, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఇతర పింఛన్ లబ్ధిదారులకు నెలకు రూ.4 వేలు, వికలాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇచ్చేలా రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఇందుకోసమే సోనియాగాంధీకి వేలాది పోస్టు కార్డులు రాస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. సోనియా గాంధీ సంతకం పెట్టిన గ్యారంటీ కార్డులను ఎన్నికలకు ముందు ఇంటింటికీ పంపి ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు మహేందర్, సంపత్ గౌడ్, రూప్ సింగ్, అర్చనా సేనాపతి, లలిత యాదవ్, మనోజా గౌడ్, శోభ, లావణ్య, కవిత, పరమేశ్వరి, రజిత రెడ్డి, ఈగ సంతోష్, మనోజ్ గౌడ్, నరేందర్ యాదవ్, రాము యాదవ్, మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కాసర్లకు నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మోపాల్ మండలం సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా సేవలు అందిస్తున్న డాక్టర్ కాసర్ల నరేష్ రావు నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్ అందుకున్నారు. హైదరాబాదులోని ఏఎస్ రావు నగర్ లో గల వరల్డ్ క్లారిటీ అవార్డ్స్ సెర్మనీ బుధవారం నాడు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలందించిన వారికి జాతీయస్థాయి ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు. ఈ క్రమంలో గత 23 సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా విద్యారంగంలో ఉపాధ్యాయులుగా అపూర్వమైన సేవలను అందిస్తూ ఎందరో విద్యార్థులను పాలకమలుగా తీర్చిదిద్దిన, దిద్దుతున్న డాక్టర్ కాసర్ల నరేశ్ రావుకు అవార్డుకు సంస్థ సభ్యులు అందించారు. విద్యావేత్తలు నాగేశ్వరావు, మీనుశ్రీ, మిస్ తెలంగాణ జెనియా, చారిటీ సంస్థ నిర్వాహకులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 200 మంది సభ్యులు ఇందులో పాల్గొన్నారు. నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న కాసర్లను జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్, రాష్ట్రీయ పండిత పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు జమీలుల్లా, రమణ చారి, సిర్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, టి. టి. యు లాటికర్ రాము, తదితరులు అభినందించారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకోవడానికి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 13 రోజులు అయిన ప్రభుత్వ విద్యా సంస్థల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా బెస్ట్ డెవలప్మెంట్ స్కూల్ స్కీము సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా మూడు సంవత్సరాల నుంచి నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 17 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటికీ విడుదల చేయకపోవటం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ భాధ్యరాహిత్యం కనపడుతుంది అన్నారు. అదే విధంగా సమాజాన్ని మార్చే శక్తిగల విద్యారంగానికి మంత్రిని కేటాయించకపోవటం సిగ్గు చేటు అన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న, మండలాల వారిగా ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారులను నియమించిన ఫలితం మాత్రం శూన్యం అన్నారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా ఉండటం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి అని అన్నారు. అదే విధంగా ఎంసెట్ కౌన్సెలింగ్ ఇప్పటికీ నిర్వహించక విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వనిదే అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు నాగరాజు, పెద్ది సూరి, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, గణేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రశాంత్, రాజు, జిల్లా కమిటీ నాయకులు విశాల్, శివ, అభిషేక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డి టోర్నీకి జిల్లా క్రీడాకారిని మేఘన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారిణి మేఘన ఎంపికైనట్లు జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన అండర్ 18 రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో సిరికొండ మండలం లోని హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన మేఘన తనదైన శైలిలో ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శించి తెలంగాణ రాష్ట్ర జట్టులో చోటు సాధించింది. దీంతో ఈనెల 28 నుంచి జూలై 1 వరకు ఉత్తరఖండ్ రాష్ట్రం లోని హరిద్వార్ లో జరిగే జాతీయస్థాయి కబడి టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించనుంది. ఈనెల 11 నుంచి 24 వరకు కబడ్డీ అకాడమీ బాచుపల్లి హైదరాబాద్ లో జరిగిన శిక్షణ శిబిరంలో మేఘన చక్కని ప్రతిభ కనబరిచి జాతీయ కబడ్డీ జట్టులో చోటును తగ్గించుకుంది. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ సంఘ బాధ్యులు అధ్యక్ష కార్యదర్శులు ఏ. లింగయ్య, కే. గంగాధర్ రెడ్డి ఈ విషయాన్ని తెలిపారు. మేఘనను ప్రోత్సహించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు కాశాని వీరేశం, మహేందర్ రెడ్డికి జిల్లా కబడి సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. మేఘన జాతీయ కబడ్డీ జట్టులో స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ అభినందించారు.

## అణగారిన వర్గాల రాజ్యం కోసం ధర్మ సమాజ్ పార్టీ

### డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అణగారిన వర్గాల రాజ్యం కోసం ధర్మ సమాజ్ పార్టీ పాటు పడుతుందని డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్ అన్నారు. నిజామాబాద్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ 90% ప్రజల రాజస్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ 10వేల కిలోమీటర్ల పాదయాత్ర నిజామాబాద్ జిల్లా పట్టణ కేంద్రానికి చేరుకొని నేటికీ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గుర్తుగా శిలాఫలకానికి రంగులు వేసి పూలమాలలు వేశారు. అనంతరం డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్ మాట్లాడుతూ స్వరాజ పాదయాత్ర ఉద్దేశాన్ని గుర్తు చేస్తూ, పాదయాత్రలో విశారదన్ సార్ మాట్లాడిన మాటలు గుర్తు చేస్తూ భారత రాజ్యాంగ విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యత, మహనీయుల ఆశయ సాధన కై సాగిన పాదయాత్ర అనంతరం హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహించి ధర్మసమాజ్ పార్టీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. అణగారిన వర్గాల రాజ్యం కోసం ధర్మ సమాజ్ పార్టీ పాటు పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్, జిల్లా నాయకులు ప్రశాంత్, రమేష్, మండలాల అధ్యక్షులు శ్రీకాంత్, ఉమేష్, గంగాధర్, కిషన్, పోచయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నవీపేట్‌లో విషాదం.. విద్యుత్ షాక్‌తో కూలీ మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్



నవీపేట్ మండలం లింగాపూర్ గ్రామ శివారులో జరిగిన ఓ దుర్ఘటనలో విద్యుత్ షాక్కు గురై రెటంజర్ల పోశెట్టి (38) అనే కూలీ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే, శివకుమార్ పొలంలో వేలాడుతున్న విద్యుత్ సర్వీస్ వైర్ల విషయంలో విద్యుత్ అధికారులు అతన్ని హెచ్చరించి, కనెక్షన్ తొలగించి వెళ్లారు. అయితే, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండానే, శివకు మార్ అదే గ్రామానికి చెందిన రెంజర్ల పోశెట్టిని వైర్లు సరిచేయడానికి కూలీగా పిలిచాడు. పోశెట్టి, శివకుమార్‌తో కలిసి కరెంటు స్తంభం ఎక్కి బోరుబావికి వెళ్లే సర్వీసు వైరును సరిచేస్తుండగా, దురదృష్టవశాత్తు 11కేవీ విద్యుత్ వైర్ల షాక్‌కు గురై అక్కడికక్కడే స్తంభం పైనే మరణించాడు. ఈ విషయం పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారులకు తెలియగానే వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ గ్రామ పెద్దలతో మాట్లాడగా, గ్రామస్తులు మరణించిన పోశెట్టి కుటుంబానికి శివకుమార్ తరపున రూ.4లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. శివకుమార్ అందుకు అంగీకరించిన తర్వాత, నవీపేట్ ఎస్.హెచ్.ఓ. గ్రామస్తుల సహాయంతో స్తంభంపై ఉన్న పోశెట్టి మృతదేహాన్ని కిందకు దించి, పోస్ట్‌మార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో లింగాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## "డివైఎస్ ఓ కోసం పోటాపోటీ"

- ఈ నెలాఖరుతో కొత్తగా వచ్చే అధికారి ఎవరో...?
- జీవో ప్రకారం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కే...?
- అధికార పార్టీ నేతలతో జూనియర్ల పైరవీలు, ప్రయత్నాలు
- సందేహంలో జిల్లా వ్యాయామ విద్య వ్యవస్థ
- కలెక్టర్ నిర్ణయమే తుది నిర్ణయం...!

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హోదా కోసం పోటాపోటీగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. నిజామాబాద్ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఈ నెలాఖరుతో పదవి విరమణ పొందుతున్న నేపథ్యంలో ఈ విషయం గత ఆరు నెలలుగా చర్చనీయాంశంగా మారింది. గతంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థగా, జిల్లా యువజన శాఖగా ఈ రెండు వేరువేరుగా ఉండేవి. అయితే 2014 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఈ రెండు శాఖలను విలీనం చేసి జిల్లా యువజన క్రీడల శాఖగా మార్చిన విషయం తెలిసిందే. ఈ రెండు శాఖలకు వేరువేరుగా ప్రత్యేక అధికారి ఉండగా రెండు శాఖలకు ఒకే అధికారిగా చేస్తూ అప్పటి ప్రభుత్వం మార్పులు చేసింది. ఇదిలా ఉండగా డివైఎస్ఓ ఆ బాధ్యతలను సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కు అప్పగించాలని ప్రభుత్వ ఉత్తర్వు 2023 సంవత్సరంలో విడుదలైంది. దీంతో పలు జిల్లాలలో ఈ జీవో అమలవుతూ సీనియారిటీ ఉన్న సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కు డివైఎస్ ఓ బాధ్యతలను అప్పగించారు. ఈ ఉత్తర్వు ప్రకారం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ డివైఎస్ ఓ గా కొనసాగుతున్నారు. కాగా కొన్నిచోట్ల మాత్రం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఇతర శాఖల అధికారులకు సైతం డివైఎస్ఓ గా అదనపు బాధ్యతలను ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా నిజామాబాద్ రిటైర్డ్ అవుతున్న నేపథ్యంలో అర్హత ఉందా లేదా అనే సందేహం నెలకొంది. పాలనాపరంగా ఏడాదిలోపు సర్వీసు ఉన్నవారికి అదనపు బాధ్యతలను అప్పగిస్తే అనతి కాల సమయంలోనే మార్పులు చేర్పులు అనే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున... ఆ తర్వాత ఉన్న సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కు బాధ్యతలు అప్పగించాల్సి ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ డివైఎస్ ఓ హోదా కోసం వ్యాయామ విద్య వ్యవస్థలో తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఎవరి ప్రయత్నాల్లో వారు నిమగ్నమయ్యారు. ఒక ప్రక్క ఉత్తర్వును అనుసరిస్తూ వెళుతుండగా మరికొందరు అధికార పార్టీ నేతల చుట్టూ తిరుగుతున్న సందర్భాలు లేకపోలేదు. అంతేకాకుండా అధికార పార్టీ మార్పు జరగడంతో గత ఏడాది నుంచే పైరవీల తంతు కొనసాగుతుందని చర్చలు జరుగుతున్నాయి. కానీ అధికార పార్టీ ఇలాంటి వాటికి అవకాశం ఇవ్వదనే గట్టి నమ్మకం అందరిలో ఉన్న విషయం తెలిసిందే. నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నేతలు నిర్ణయించారని దృఢ సంకల్పంతో ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ సంబంధిత శాఖ పై అధికారుల సూచనల మేరకు జిల్లా పాలనాధికారి నిర్ణయమే తుది నిర్ణయం కావచ్చు అని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ మరో వారం రోజుల్లో ఈ ఉత్కంఠకు తెరపడనుంది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
26-06-2025



# రైతు ఐడియా అదుర్స్ వినూత్న ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని నేరాల్ తాండ కు చెందిన టీకారం అనే రైతు వినూత్న ప్రయత్నంతో కలుపు తీయడానికి సామాన్యంగా కూలీలు గాని, ఇతర యంత్రాలు ఉపయోగించి పిచ్చి మొక్కలను తొలగిస్తారు. ఈ రైతు ఐడియా మాత్రం అదుర్స్, ఏకంగా టు వీలర్ బైక్ నాగలి అమర్చి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ ఐడియా చూసిన చుట్టూ ప్రక్కల రైతులు ఆశ్చర్య పరిచింది . ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. కలుపు తీయడానికి కూలీలను నియమించ ుకోవాలంటే రోజుకు వందల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. దీనికోసం ప్రత్యేకంగా యంత్రాలను కొనాలంటే వేల లో ఖర్చు పెట్టాలి. దాదాపు ప్రతి రైతు ఇంట్లో ఉండే మోటార్ సైకిల్ కు ఒక నాగలిని అమరచడం ద్వారా ఈ ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చని అయినా తెలిపారు. కూలీలతో పోలిస్తే బైక్ సాయంతో చాలా వేగంగా కలుపు తీయవచ్చు. ఇది విలువైన సమయాన్ని ఆదా చేస్తుంది, ఆ సమయంలో ఇతర వ్యవసాయ పనులపై దృష్టి పెట్టవచ్చు అని అయిన పేర్కొన్నారు. వ్యవసాయంలో శారీరక శ్రమ చాలా ఎక్కువ. ముఖ్యంగా కలుపు తీయడం వంటి పనులు చాలా శ్రమతో కూడుకున్నవి అని ఆయన తెలిపారు. ఈ యంత్రం వాడకం ద్వారా రైతు శారీరక శ్రమను తగ్గించుకోవచ్చని అయినా తెలిపారు. ఇది కేవలం ఆవిష్కరణ మాత్రమే కాదు, భారతీయ రైతుల సృజనాత్మకతకు మరియు సమస్య పరిష్కార నైపుణ్యానికి నిదర్శనం అని తెలిపారు.

## జైతాపూర్‌లో విద్యార్థులకు డాక్టర్ల ఉదారత..

### రూ. 8వేల విలువైన నోట్‌బుక్స్ పంపిణీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జైతాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు శబరి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు శబరినాథ్, విజయలక్ష్మి బుధవారం రూ.8వేల విలువైన ప్రింటెడ్ కాపీ రైటింగ్ పుస్తకాలు,నోట్‌బుక్స్, పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చడంతో పాటు,వారికి మెరుగైన అభ్యాస వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ సహాయం అందించినట్లు డాక్టర్లు పేర్కొన్నారు. ఈ విరాళం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, వారి చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శబరినాథ్ కుటుంబ సభ్యులతో పాటు, జైతాపూర్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బాలేష్, ఉపాధ్యాయిని సుమలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలం పరిధిలోని జానకంపేట్, ఠాణాకలాన్ గ్రామాలలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చిం గింత్తి ఎన్ మావి బుధవారం నాడు విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా ఆమె అక్కడి నర్సరీలు,ప్లాంటేషన్లను సందర్శించి,వాటి నిర్వహణను నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా,ఎన్నార్ఈజిఎస్ పథకం కింద పెంచుతున్న మొక్కల పెంపకం, వాటి అభివృద్ధి, వాటి సంఖ్యపై ఆమె ప్రత్యేకంగా ఆరా తీశారు.ఈ విషయమై ఆమె ఏపీవో శ్రీవాణిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. నర్సరీలలో మొక్కల పెరుగుదల తీరును,వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ట్రైనీ కలెక్టర్ పర్యటనతో నర్సరీల నిర్వహణ,మొక్కల పెంపకంపై స్థానిక అధికారులకు అవసరమైన సూచనలు, సలహాలు లభించాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు రంజిత్, ప్రేందాస్,టిఎ జ్యోతి, పీల్డ్ అసిస్టెంట్ లు చిన్నరెడ్డి,రాజు,సిసి సందీప్, పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన

### జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక స్థాయి సమావేశంలో కలెక్టర్, సీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలంను కట్టడి చేసేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. క్లోరోఫాం, డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి వాటిని వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తుండడం వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారని, కొంతమంది గర్భిణీ మహిళలు కూడా దీనిని సేవిస్తున్నట్లు తెలుస్తోందని, ఇది సదరు మహిళల ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అంగన్వాడీ కార్యకర్తల ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీని ఆదేశించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను నియంత్రించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని సీ.పీ సాయి చైతన్య సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రావడానికి రైతులను మోసం చేసింది

### విలేకరుల సమావేశంలో మాట్లాడిన కొండబాల, లింగాల

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి రైతులను పేదలను మహిళలను మోసం చేసిందని అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ మోసపూరితం మాటలతో ఇబ్బందులు పెడుతుందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో గురుజాల హనుమంతరావు నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా గోబెల్స్ ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం రాజీవ్ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టి, ఏ ఒక్కరికి పథకాన్ని మంజూరు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ముడి పెడుతున్నారని విమర్శించారు. మహిళలకు రూ. 2500 వందలు పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం, రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. రైతులకు తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చామని సంబరాలు చేసుకోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో దళితుల కుటుంబాల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షలు ఉపాధి కల్పన కోసం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవాళ్ళకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం మోసం చేస్తుందన్నారు. మాజీ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్, మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఈరోజు వరకు కూడా 45 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఆనాడు రేవంత్ రెడ్డి బ్యాంకులో రెండు లక్షల వరకు రుణాలు తెచ్చుకోండి మా ప్రభుత్వం రాగానే మాఫీ చేస్తామని అబద్ధాలు చెప్పి ఇప్పుడు 2 లక్షల లోపు రుణాలు మాత్రమే రుణమాఫీ చేస్తామని చెప్పడం మోసం చేయడం కాదా అన్నారు. అంతేకాకుండా రైతులకు కేసీఆర్ ఎకరాకు పదివేల రూపాయలు పంటల పెట్టుబడి కోసం రైతుబంధు పథకాన్ని అమలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎకరాకు 15000 రూపాయలు ఇస్తామని చెప్పి 12000 కే కుదించారు అన్నారు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు అందవలసిన రైతు భరోసా ను రెండు సీజన్లకు ఎగ్గొట్టిందని, ఒకసారి కేవలం మూడున్నర ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసా చెల్లించిందన్నారు. కుంట భూమి ఉండి రైతు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ. ఐదు లక్షలు బీమా చెల్లించిందన్నారు. ప్రభుత్వంలో ఎంత మంది చనిపోయిన బీమా చెల్లించడానికి కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయడం దారుణమన్నారు.రైతులకు ఇచ్చిన వాగ్దానాలను మరిచింది మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను తోడ్పాటు అందించామని సంబరాలు చేసుకుంటున్నారా. మోసాలు చేశామని సంబరాలు చేసుకుంటున్నారా అన్న విషయంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ మునుగోడు రత్నాకర్, గురజాల హనుమంతరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వంకాయలపాటి సత్యనారాయణ, గురుజాల కృష్ణయ్య, పువ్వాల వెంకటేశ్వర్లు, ఎండపల్లి జనార్దన్ రావు, తాతా ప్రసాద్,కొల్లి బాబురావు, సామినేని అప్పారావు, బొగ్గరపు రాంబాబు, రాచబంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంభూపాల్, రామకృష్ణకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన రాంభూపాల్ కు, క్రమశిక్షణ కమిటీ సభ్యుడు రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి, కేశ వేణు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డ వారిని పార్టీ గుర్తించి పదవులు ఇస్తుంది అనడానికి ఇది నిదర్శనం అన్నారు. పార్టీ నమ్మకంతో మీకు ఈ పదవులు ఇచ్చిందని, పార్టీ నమ్మకాన్ని కాపాడుతూ పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే విధంగా పనిచేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా రామ్ భూపాల్, రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, నవాజ్, ప్రీతం, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్, మాజీ కార్పొరేటర్ విజయ, కొండపాక రాజేష్, లవంగ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం.. ముగ్గురు మృతి

దేశ రాజధాని ఢిల్లీ నగరంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బుధవారం ఉదయం ఢిల్లీలోని రితాలా మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న పాలిథీన్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగిసి పడి దట్టంగా పొగ అలుముకుంది. ఈ ప్రమాదంలో మంటల్లో చిక్కుకుని ముగ్గురు మృతి చెందగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని 16 ఫైరింజన్లతో సహాయక చర్యలు చేపట్టింది. మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ముగ్గురు మృతదేహాలను బయటకు తీసుకువచ్చారు. గాయపడిన వారిని వెంటనే చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన కారణాలు ఇంకా తెలియరాలేదు. షాట్ సర్క్యూట్ వల్ల జరిగిందా? లేక ఎవరైనా చేశారా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## కోనాపూర్ లో బెల్టు షాపులను కట్టడి చేయాలని తీర్మానం.

### వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో బెల్ట్ షాపులను (మద్యం అమ్మకాలను) బంధు చేయించాలని బుధవారం గ్రామస్తులు అందరు తీర్మానించారు.గ్రామస్తుల తీర్మానం మేరకు గ్రామ పంచాయతీ సెక్రటరీ భరత్‌కు వినతి పత్రం ఇచ్చారు.ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో యువత మద్యానికి బానిస కాకుండా ఉండాలంటే బెల్ట్ షాపులను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుచున్నారు.మండల ఎక్సైంజ్ అధికారికి, జిల్లా కలెక్టర్ కి, స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా వినతిపత్రం ఇస్తున్నట్లు ఈ లేఖలో పేర్కొన్నారు.

## వర్ని మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో బుధవారం నాడ ుర్రైతు భరోసా సంబరాలు సుభాష్ చంద్రబోస్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు, నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,రైతు బాంధవ్యుడు పోచారం శ్రీనన్న కి కాసుల బాలరాజ్ అన్న కి బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ధన్యవాదాలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ని మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వచ్చే 6 నెలలలో ప్లాన్ అఫ్ యాక్షన్

- డ్రగ్స్ నియంత్రణను ప్రతిఒక్కరు కఠినంగా నియంత్రించాలి
- ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి
- లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి
- సైబర్ క్రైమ్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- సమీక్ష సమావేశంలో సూచనలు చేసిన పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నేరాల నియంత్రణ కొరకు సంబంధిత బోధన్ డివిజన్ ఎ.సి.పి, సి.ఐలు, ఎస్.హెచ్.ఓలు, ఎస్.ఐలతో నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. వచ్చే ఆరు నెలలలో ప్రతి ఎస్ హెచ్ ఓ లక్ష్యాలు పెట్టుకొని నేరాల నియంత్రణ కోసం ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని, ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణ కోసం పూర్తిగా కంట్రోల్ ఉండేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించేటట్లు సిబ్బందికి సంబంధించిన వెల్ఫేర్ మొదలగునవి ఒక ప్రణాళిక ప్రకారంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ నిర్వహించాలని సూచించారు. ప్రాపర్టీ అఫెన్సులలో ఉన్న ట్రెండ్ అర్థం చేసుకొని పాట్రోలింగ్ విధానంలో మార్పుల గురించి క్షుణ్ణంగా చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రతి ఎస్ హెచ్ ఓ అధికారికి వాటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ చోట రోడ్డు ప్రమాదాలు జరగకుండా కావలసిన ఏర్పాట్లు చేసి, రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ల వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు ముగించడానికి తగిన సూచనలు ఇచ్చారు. అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేయడం, కోర్టులలో ఉన్న కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేయడం, మహిళల భద్రతకోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వారికి అన్ని రకాల భద్రతల విషయంలో ఎల్లప్పుడు సహాకారాం అందించాలని తెలియజేశారు. ఇప్పటి వరకు జరిగిన నేరాలలో త్వరితగతిన విచారణ పూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారు. సైబర్ మోసగాండ్ల నుంచి ప్రజలు మోసపోకుండా ప్రతీ ఒక్కరిని అప్రమత్తం చేయాలని సూచించారు. గేమింగ్ యాప్ల పట్ల ప్రజలు మెసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యాక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి మొదలగు చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు, లాడ్జీలలో ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేయడం, పెండింగ్ లో ఉన్న ఎన్. బి. డబ్ల్యూస్ల పై ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయుట గురించి సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులలో చాలా రోజులలో పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేయాలన్నారు. అవసరం అయితే ఎల్.ఓ.సి లు పెట్టాలన్నారు. సైబర్ మోసాల నియంత్రన కోసం 1930 ఫోన్ నెంబర్ గురించి ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిదులలో పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, బీట్ల ఏర్పాటు, రాత్రి సమయా లలో వాహనాల తనిఖీ చేసి దొంగ తనాల నివారణకు కృషి చేయడం, ఎటువంటి చిన్న నేరాలు జరుగకుండా సంబంధిత అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో నిఘా వ్యవస్థ పటిష్ట పర్చడం, డయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

## హెడ్మాస్టర్ల బదిలీల తర్వాత పదోన్నతులు నిర్వహించాలి

### పలువురు హెడ్మాస్టర్ల విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

మేము 2023 సెప్టెంబర్ మాసంలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా మొట్టమొదటిసారి మల్టీ జోన్ లో పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లా లోని గాంధారి మండలం లోని వివిధ ఉన్నత పాఠశాలలకు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉమ్మడి జిల్లా స్థాయి పోస్టుగా ఉన్న గెజిటెడ్ హెచ్. ఎం పోస్ట్ ను మల్టీ జోన్ పోస్టుగా మార్చడం వల్ల మేము సుమారు 200 కిలోమీటర్ల దూరం వచ్చి పని చేస్తున్నాం..వారు తెలిపారు. బదిలీలలో మా సొంత జిల్లాకు వెళ్తాం అనుకున్న దశలో ప్రభుత్వం బదిలీలు చేయకుండా కేవలం పదోన్నతులు కల్పిస్తుందని పత్రికల ద్వారా తెలిసిందని తెలిపారు. అలా జరిగినచో మాకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.. ఇచ్చటనే రిటైర్మెంట్ కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.. పత్రికా ముఖంగా ప్రభుత్వానికి మా విజ్ఞప్తి ఏమనగా గతంలో పదోన్నతులు ఇచ్చే ముందు తప్పనిసరిగా బదిలీలు చేయాలి కనక బదిలీ చేసిన తర్వాత వారికి పదోన్నతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపారు. ఈ దశలో బుధవారం పత్రికల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గెజిటెడ్ హెడ్మాస్టర్లకు బదిలీలు జరపకుండా స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్మాస్టర్లు గా పదోన్నతి ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమం లో శ్రీహరి పీజీహెచ్ఎం జడ్పీహెచ్ఎస్ గౌరరం కలాన్,పి.శ్రీనివాస్ పీజీహెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ గండివేట్,జి.రంగారావు పీజీహెచ్ఎం.జడ్పీహెచ్ఎస్ పోతంగల్ కలాన్.కుమార స్వామి పీజీహెచ్ఎం జడ్పీహెచ్ఎస్ పేట్ సంగం పాల్గొన్నారు

## కె టి ఎస్ విద్యార్థికి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు..

### ప్రిన్సిపాల్ పరశురామ్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని నేరల్ తండాకు చెందిన గోతి శ్రీనివాస్ ఇటీవలే వెలువడిన పరీక్షలలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలలో ఒకటి ఆర్మీ రేడి యోలజీ సాధించినట్లు కే టి ఎస్ ప్రిన్సి పాల్ పరశురాం తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ స్కూల్లో చదివిన పేద విద్యార్థికి మూడు ఉద్యోగాలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమం లో పాఠశాల డైరెక్టర్ హరి సింగ్, సురత్రామ్, విజయ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నూతనపాటి నందమయ్య జ్ఞాపకార్థం నగదు వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలోని రైతు వేదికకు నూతనపాటి వెంకటేశ్వర్లు వారి నాన్న జ్ఞాపకార్థం పదివేల రూపాయలను రైతు వేదిక డెవలప్మెంట్ కొరకు అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతులకు, వివిధ కార్యక్రమాలకి రైతు వేదిక ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు,జిల్లా ఆత్మ అడ్వైజర్ ,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, బత్తుల శ్యాంసుందర్, పెంట్యాల అప్పారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మనం చిన్నప్ప, సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్ కే సుభాని,ఇటుకురాళ్ళ లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులుగా సోమపొంగు శ్యాం సుందర్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



స్వేరో సంస్థ వ్యవస్థాపకులు డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులు ఎమ్,ఇదయ్య ఆధ్వర్యంలో మధిర లో నిర్వహించిన సమీక్షా సమావేశం లో నాగులవంచ రైల్వే కాలనీ కీ గ్రామనికి చెందిన సోమపొంగు శ్యాంసుందర్ నీ మధిర నియోజకవర్గం అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్బంగా అధ్యక్షులు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ జ్ఞాన యోధులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తూ స్వేరో సంఘాన్ని బలోపేతం చేస్తూ స్వేరో సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలలో గ్రామాలలో మరింత ముందుకు స్వేరో సంఘాన్ని తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కష్టపడుతూ మరింత ముందుకు తీసుకెళ్తానని అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎం శివాజీ,జనరల్ సెక్రెటరీ ఉపేందర్, స్వేరో నాయకులు ఎం హరీష్ ,డి సందీప్ , జి సాకేత్ ,రోశయ్య ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### రుద్రూర్ మండలంలో చోటు చేసుకున్న ఘటన..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలం అంబం (ఆర్) గ్రామానికి వెళ్లే మార్గంలో బుధవారం ఉదయం అనుమానాస్పదంగా మృతిచెందిన వ్యక్తి మృతదేహం కన్పించడంతో కలకలం సృష్టించింది. రుద్రూర్ గ్రామానికి చెందిన కుమ్మరి కాడే చిన్న సాయిలు అనే వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారంఅందించారు.పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రాథమికంగా రోడ్డు ప్రమాదమే కారణమై ఉండవచ్చని అనుమానిస్తున్నారు.అయితే,మరిన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి మృతికి గల స్పష్టమైన కారణాలు, తదితర వివరాలు ఇంకా వెల్లడి కావలసి ఉంది.ఈ ఘటనపై రుద్రూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...మంద రాములు(42) తండ్రి వెంకటేశ్వర్లు రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు.బాధితుడిని గమనించిన స్థానికులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు వారు తెలిపారు,మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు,ఒక కుమారుడు ఉన్నారు.రాములు తాటి ముంజలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు, కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు.

## ఫాథర్ శౌరికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని ఆర్.సి.యం చర్చి విచారణకు నూతనంగా విచ్చేసిన రెవ. ఫాథర్.శౌరి ని జగన్నాథపురం మదర్ మేరీ చర్చి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోగంటెల నాగేశ్వరావు,వేర్పుల అనిల్ కుమార్, కాశిమాల గోపి, కాశీమాల విజయ్, కాశీమాల శ్రావణ్ కుమార్, కాశిమాల అశోక్, కాశీమాల ప్రేమ్ చంద్. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలి : హైకోర్టు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి ఇవాళ తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండలంలోని వందనం ప్రాథమిక పాఠశాలను గౌరవ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించినారు .పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని మధ్యాహ్నం భోజనమును పాఠశాల పరిశుభ్రతను మరియు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ బడిబాట విద్యార్థుల నమోదు ముఖ గుర్తింపు గురించి పరిశీలన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సామినేని సత్యనారాయణ , ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ , గిరదా వరి సోయం రఘు,మండల విద్యాశాఖ అధికారి సలాధి రామారావు పాల్గొన్నారు.



# కురిసిన వర్షానికి అన్నదాతల హర్షం వ్యక్తం..

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/గాంధారి

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం, మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాలలో బుధవారం రోజు తేలిక పాటు మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షంతో వేసవి ఉక్కపోత నుంచి ప్రజలకు ఉపశమనం లభించగా, ముఖ్యంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా తొలకరి జల్లుల కోసం ఆకాశం వైపు ఎదురుచూస్తున్న అన్నదాతలకు ఈ వర్షం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటికే చాలా మంది రైతులు పత్తి, సోయాబిన్, మొక్కజొన్న వంటి పంటల కోసం భూములను సిద్ధం చేసుకుని విత్తనాలు వేశారు. సరైన సమయంలో పడకపోయినా ఈ వర్షం కురవడంతో, వేసిన విత్తనాలు మొలకెత్తడానికి మరియు పంట ఎదుగుదలకు ఈ వర్షం చాలా సహాయపడుతుందని రైతులు తెలిపారు. ఒక రైతు మాట్లాడుతూ.. "ఈ వర్షం మా పాలిట వరంలా మారిందని తెలిపారు. విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూస్తున్నాము అని తెలిపారు. ఇప్పుడు మా విత్తనాలు మొలకెత్తి, పంట పచ్చగా ఎదుగుతుందనే నమ్మకం వచ్చింది," అని తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ వర్షం భూగర్భ జలాల మట్టం పెరగడానికి కూడా దోహదపడుతుందని, రాబోయే రోజుల్లో వ్యవసాయ అవసరాలకు నీటి కొరత తీరుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
26-06-2025


# ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన భీంగల్ మున్సిపాలిటీని సందర్శించారు. పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా చొరవ చూపాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, మంజూరీ ప్రక్రియలలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకునేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను అందించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు మున్సిపాలిటీల పరిధిలో కూడా ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని, మంజూరీలు తెలుపబడిన వారందరూ ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని, అవసరమైతే ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద లక్ష రూపాయల వరకు రుణం అందించేలా చొరవ చూపాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని, నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం తరఫున అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు ఉచితంగా ఇసుక సరఫరా వంటి తోడ్పాటును అందించాలని సూచించారు. భారీ వర్షాలు కురిస్తే నిర్మాణ పనులకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, బేస్మెంట్ లెవెల్ వరకు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసేలా చొరవ చూపాలని అన్నారు. ఆయా దశల ఇళ్ల నిర్మాణాలను అనుగుణంగా లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాను తదుపరి సమీక్ష జరిపే సమయానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పూర్తి స్థాయిలో పురోగతి కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలి పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న మన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి ఇదిలా ఉండగా, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ భీంగల్ పట్టణంలోని బోయిగల్లి, బాపూజీనగర్ లలో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా గత సంవత్సరం మొక్కలు నాటిన బ్లాక్ ప్లాంటేషన్ ను తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యా లయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దర ఖాస్తులను ఆన్ లైన్లో నమోదు చేస్తున్న తీరును పరి శీలించారు. ఆగస్టు 14వ తేదీ లోపు అన్ని దరఖాస్తులను పరి ష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదే శించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, భీంగల్ మున్సి పల్ కమిషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ షబ్బీర్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడితే ఖబడ్దార్


## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లైని రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడితే ఖబర్దార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లైని రమేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో గెలిచి బి ఆర్ఎస్ కు అమ్ముడుపోయిన మాజీ ఎమ్మెల్యే సురేందర్, బారాస కార్యకర్తలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి చేస్తే ఎల్లారెడ్డి నియోజకవర్గం ప్రజలు ఎందుకు ఓడించారు సమాధానం చెప్పాలని ఆయన తెలిపారు. మదన్మోహన్ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలంతా ఆకర్షితులయ్యారు అని తెలిపారు. తనదైన శైలిలో గ్రామ గ్రామాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని దాన్ని చెరిపేయడం అంతా ఆశ మషి విషయం కాదని మీరా మాకు చెప్పేది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఖబర్దార్ అంటూ సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలోకి గెలిచి ఇచ్చి బి ర్ ఎస్ అమ్ముడుపోయిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, కార్యకర్తలు, ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయారని ఆయన విమర్శించారు.

# ఉపన్యాస పోటీల్లో మొదటి బహుమతి సాధించిన వాసవి విద్యార్థి



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణం లోని వాసవి హైస్కూల్ విద్యార్థి నిఖిల్ గౌడ్ డివిజన్ ఉపన్యాస పోటీల్లో మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాసవి హైస్కూల్ సెక్రెటరీ మోటమర్రి నాగరాజు మాట్లాడుతూ ఇది వారికి ముఖ్యమైన మైలురాయిని, విద్యార్థులు పోటీలలో పాల్గొనడం ద్వారావారువ్యక్తిత్వంనైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తంచేయడానికి,ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికి అవకాశం లభిస్తుందని, తెలిపారు.

# మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాని ఆదర్శంగా నిలుపాలి.

## వన మహోత్సవానికి నర్సరీలలో మొక్కలు సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



పచ్చదనం పెంపొందించేందుకు నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలు సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ చింతకాని మండలంలో బుధవారం పర్యటించారు. వందనం గ్రామంలోని నర్సరీ ని సందర్శించి, నర్సరీ అంతా కలియతిరిగి మొక్కలను పరిశీలించారు. జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని, మొక్కల సంరక్షణకు చేయాల్సిన కార్యచరణ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాకు ఆదర్శంగా నిలపాలన్నారు. గతం కంటే స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో ప్రతి శాఖ, వారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్ మొదలైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు నిర్వహించాలన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇళ్లకు పంపిణి చేసే మొక్కల పెంపకం సైతం అధికారులు పరిశీలించాలని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్ష ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ వందనం గ్రామంలోని స్వయంభు శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంను దర్శించుకున్నారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆశ్వీరాదం ఇచ్చి స్వామివారి శేషవస్త్రం, తీర్థాప్రసాదాలు కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, చింతకాని ఎంపీడీవో శ్రీనివాస రావు, డిప్యూటీ తాసిల్దార్ ,గిరదావరి సోయం రఘు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి





## సబ్ కలెక్టర్ కిరణ్మయి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాల పైన అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మై మాట్లాడుతూ మాదకద్రవ్యాలను అరికట్టడం ప్రజలందరి బాధ్యత అని, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, విద్యార్థులకు సూచించారు. పోలీసు శాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల, కళాశాల, విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

# బనకచర్లను అడ్డుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)..



అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన టన్నెల్ టెక్నాలజీ నిపుణులు కర్నల్ పరిక్షిత్ మోహ్రా జులైలో రాష్ట్ర నీటిపారుదల శాఖలో చేరనున్నారని తెలిపారు. అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై సమీక్షించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పునరుద్ధరణ పనులకై ఎన్డీఎస్ఏ డిజైన్ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తుందన్నారు. పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా ప్రతివారం సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు తనకు నివేదికను సమర్పించాలన్నారు. కేంద్ర జలసంఘం సూచనలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలనీ, డిండి ప్రాజెక్ట్ భూసేకరణ విషయమై సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని అన్నారు.

## ఆధునికంగా ఎస్ఎల్‌బీసీ పనులు

శ్రీశైలం ఎడమ కాలువ (ఎస్ఎల్‌బీసీ)పనుల పురోగతిపై సమీక్షించిన మంత్రి, పునరుద్ధరణ పనుల కోసం అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీలతో చర్చించి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నామన్నారు. ఈమేరకు అధికారులకు ఆదేశాలు ఇచ్చామనీ, పనులను వేగవంతం చేసేందుకు ఖర్చుకు వెనకాడకుండా ముందుకు పోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నీటిపారుదల శాఖలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియను పూర్తిచేయాలనీ, అనంతరం బదిలీల తంతును వెంటనే చేపట్టాలని సూచించారు. ప్రధాన ప్రాజెక్టులలో పూడికతీత పనులపై ఆయన స్పందిస్తూ అనేక జలాశయాలు పూడికతో నిండినందున 20 నుంచి 25 శాతం మేర నీటిసామర్థ్యం తగ్గిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాగార్జునసాగర్, నిజాంసాగర్ తదితర ప్రాజెక్టుల పూడిక తీత పనులపై ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా నాగార్జునసాగర్ పూడికతీత పనులను సత్వరం ప్రారంభించాలన్నారు. ఈవిషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమాచారం అందించాలని అధికారులను సూచించారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప
- మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల ప్రతిజ్ఞ



వర్ధన్నపేట,జూన్25,టైమ్స్ ఆఫ్ వార్త:

యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, బాగా చదువుకోవాలని వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప సూచించారు. ఈ నెల 26న అంతర్జాతీయ డ్రగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని, అప్పుడే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు.గంజాయి, డ్రగ్స్, గుట్క, ధూమపానం, ఆన్ లైన్ బెట్టింగ్ మోసాల బారిన పడవద్దని, సెల్ ఫోన్ కు ఎక్కువ అడిక్ట్ కావద్దని సూచించారు. యువత సైబర్ మోసాల బారిన పడవద్దని, ఏదైనా మోసం జరిగితే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి కాల్ చేయాలని తెలిపారు. గంజాయి, గుట్కా, డ్రగ్స్, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు, దూమపానంకు దూరంగా ఉంటామని కాలేజీ, హై స్కూల్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్, ఎన్సిసి ఆఫీసర్ ఎన్ మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుమారస్వామి, దేవయ్య, రోహిణి, అశోక్, ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు మహిళ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి గ్రామానికి చెందిన పేర్ల చిన్నమ్మ (50) పాముకాటుతో మృతి చెందింది. తన మొక్కజొన్న పొలంలో కలుస్తుండగా పాము కరిచింది. కరిచిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలుపగా ఆమెను చికిత్స కోసం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందింది. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 60 ఏళ్ల మహిళ కడుపు నుండి 6 కిలోల కణితి తొలగింపు

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఇటీవలే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ల బృందం బుధవారం మరో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే..నల్గొండ జిల్లా, పర్వేదుల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయసు మహిళ గత రెండేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చింది. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమె కడుపులో కణతి ఉన్న ట్లు గుర్తించారు. మహిళ కుటుంబ సభ్యుల సమ్మతితో బుధవారం ఆపరేషన్ చేసి సుమారు 6 కిలోల బరువున్న కణతిని తొలగించారు. ఈ అరుదైన శస్త్రచికిత్సలో సర్జన్ల బృందం డాక్టర్ శ్రీకాంత్ వర్మ, డాక్టర్ నిఖిత ,డాక్టర్ వంశీ, డాక్టర్ దివ్య, అనస్తీషియా బృందం డాక్టర్ బద్రి నారాయణ , డాక్టర్ నవీన్, డాక్టర్ సుధా, డాక్టర్ గిరి, డాక్టర్ శ్వేత సుమారు నాలుగైదు గంటల పాటు శ్రమించి ఈ కణతిని తొలగించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# హలో ముదిరాజ్.. చలో గిర్నిబాయి..

వరంగల్,జూన్25,టైమ్స్ ఆఫ్ వార్త:








తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాలతో జూన్ 27, శుక్రవారం రోజున తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం, గిర్నిబాయి గ్రామంలోని వందన గార్డెన్లో ఉదయం 11 గంటలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ విస్తృత సాయి సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు పొన్న మొగిలి, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, జిల్లా కార్యదర్శి నిరటి సదానందం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సమావేశానికి మాజీ ప్రజా ప్రతినిధులు, కుల పెద్ద మనుషులు, మత్స్యసహకార సంఘ పాలకవర్గము సభ్యులతో సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి ఉపసభాపతి డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజు, ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్లెబోయిన అశోక్ ముదిరాజు హాజరవుతున్నారని తెలిపారు. కావున జిల్లాలోని అన్ని మండలాల నుండి ముదిరాజ్ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని పొన్నం మొగిలి ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు, చొప్పరి సోమయ్య ముదిరాజ్ చీఫ్ ప్రమోటర్ మత్స్యశాఖ, శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ నీరటి సదానంద ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు.

# రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని తండ్రి నాలుక కోసిన కొడుకు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని, తండ్రి పేరు మీద ఉన్న భూమి తన పేరు మీద చేయించలేదని కన్నకొడుకే తండ్రి నాలుక కోసిన ఘటన మెదక్ జిల్లా, హవేలీ ఘనపూర్ మండలం, ఔరంగాబాద్ తండాలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రైతుబంధు కింద భానోత్ కిరీయా అనే రైతుకు ఎకరాకు 6,000 చొప్పున అతని ఖాతాలో రూ.9,000 జమ అయ్యాయి. అతని చిన్న కుమారుడు సంతోష్ రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని తండ్రిని కోరగా దానికి అతను ఆసుపత్రిలో 5,000 రూపాయలు వైద్య ఖర్చులకు ఖర్చు అయ్యాయని, మిగతా 4,000 తీసుకోవాలని చెప్పిన వినకుండా ఆగ్రహంతో కొడవలితో తండ్రి నాలుకను కోశాడు. దీంతో తీవ్ర రక్తస్రావం కాగా ఆయనను ప్రభుత్వాసుపత్రికి తరలించగా నాలుగు కుట్లు వేశారు. నిందితుడిని హవేలీ ఘనపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నోబెల్ బహుమతిపై ట్రంప్ ఆకాంక్ష

(మొదటి పేజీ తరువాయి)..




మరోవైపు నోబెల్ శాంతి బహుమతి తనను వరించకపోవచ్చని ఇటీవల కాలంలో ట్రంప్ తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆయన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు చేస్తూ "నేను ఏం చేసినా.. నాకు నోబెల్ ప్రైజ్ రాదు. భారత్-పాక్ మధ్య యుద్ధం ఆపినా.. సెర్బియా - కొసావో మధ్య పోరాటాన్ని నిలిపినా బ హుమతి లభించదు" అని విచారం వ్యక్తం చేశారు.

### ప్రతిపాదన విరమించుకున్న ఉక్రెయిన్ సభ్యుడు..

ట్రంప్ పేరును ఉక్రెయిన్‌కు చెందిన చట్టసభ సభ్యుడు ఒలెక్సాండర్ మెరెఝూకో కూడా నోబెల్‌కు ప్రతిపాదించారు. కానీ, అమెరికా అధ్యక్షుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడంలో విఫలం కావడంతో ఇప్పుడు తాజాగా ఆ నామినేషన్‌ను ఉపసంహరిం చుకుంటున్నట్టు ప్రకటించారు. తనకు ట్రంప్‌పై నమ్మకం పోయిందని ఆయన ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఆపుతానని ఎన్నికల వేళ ట్రంప్ హామీ ఇచ్చారు. ఆయన ప్రతి పాదించిన శాంతి ఒప్పందాన్ని ఉక్రెయిన్ అంగీకరి ంచినా..రష్యా ఒప్పుకోలేదు. ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వం ట్రంప్ పేరును నోబెల్ ప్రైజ్‌కు నామినేట్ చేసింది. ఆ మర్నాడే ఆయన ఇరాన్‌పై బంకర్ బస్టర్ బాంబులతో దాడులు చేయించారు. ఈ పరిణామాలతో ఒక్కసారిగా పాక్ షాక్‌కు గురైంది. తమ పొరుగుదేశంపైనే ట్రంప్ విరుచుకుపడటంతో ఏం చేయాలో పాలుపోలేదు. చివరికి పాక్ ప్రతిపక్షాలు ఆ ప్రభుత్వాన్ని తప్పుపట్టాయి. నోబెల్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఇక భారత్ కూడా పాక్‌తో ఘర్షణను ట్రంప్ ఆపలేదని పలుమార్లు తేల్చిచెప్పింది.

## అదనపు కలెక్టర్ల బడిబాట



హైదరాబాద్ : రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల ను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారం లో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సిఎం సూచించారు. వి ద్యా శాఖపై ఐసిసిసిలో సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏ డాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సిఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్ర త్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. మధ్యాహ్న భోజ నం తయారీకి సంబంధిం చి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని సోలార్ కిచెన్‌ల ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ప దో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదవుతు న్న విద్యార్థుల సంఖ్య కు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్లో చేరే లా చూడాలని సిఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని తద్వారా వారి జీవితానికి ఢో కా ఉండదని సిఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

# డెడ్‌లైన్.. సెప్టెంబర్ 30

(మొదటి పేజీ తరువాయి)..



ఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు సుమారు నెల రోజుల గడువు అవసరమని రాష్ట్రం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ చెప్పారు. ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందనీ, అయితే, సమగ్ర ప్రక్రియ పూర్తి చేసేందుకు కొంత వ్యవధి అవసరమని కోరారు. వార్డు విభజన, రిజర్వేషన్ల వర్గీకరణకు కనీసం 20 రోజుల గడువు కావాలని విన్నవించారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు సీనియర్ న్యాయవాది విద్యాసాగర్ స్పందిస్తూ.. ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు లభించిన తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రెండు మాసాల సమయం తమకు అవసరమన్నారు. ప్రభుత్వం నుంచి చట్ట ప్రకారం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తే రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఏర్పాట్లు చేసేందుకు రెండు నెలల సమయం అవసరమని వాదించారు. పిటిషనర్ల తరఫు లాయర్ భాస్కర్ రెడ్డి వాదిస్తూ.. 2024, జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసిందనీ, పదవీ కాలం ముగిసి దాదాపు 18 నెలలు అయ్యిందని వాదించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కాలపరిమితి ముగిసిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధనను ప్రభుత్వం ఉల్లంఘించిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచుల పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర కాలమవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం లేదని వాదించారు. తాజా మాజీ సర్పంచ్‌లను పక్కన పెట్టి గ్రామ పంచాయతీలను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 నిబంధనలకు తిలోదకాలిచ్చిందని చెప్పారు. పదవీకాలం ముగిసిన ఆరునెలల్లోగా స్థానిక ప్రభుత్వాల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాజ్యాంగ అధికరణాల స్ఫూర్తిని నీరుగార్చిందన్నారు. గత విచారణ సమయంలో కూడా ఎన్నికలు నిర్వహించేందుకు రెండు నెలల గడువు కోరిన ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు గడువు కోరడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పేరుకు పోయాయనీ, సమస్యల పరిష్కారంలో తీవ్ర అలసత్వం నెలకొందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పాలకమండళ్లు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు కోత పడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పనులు చేపట్టేందుకు రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులను అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు సర్పంచులుగా తమ సొంత డబ్బులు వెచ్చించారని గుర్తుచేశారు. తక్షణమే ఆ నిధుల్ని విడుదల చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఎన్నికలు నిర్వహించేందుకు ఇంకా గడువు కావాలనే యోచనలో ప్రభుత్వముంటే ఎన్నికలు నిర్వహించే వరకు సర్పంచులకు పాలనా బాధ్యతలు అప్పగించేలా మధ్యంతర ఆదేశాలు వెలువరించాలని కోరారు. మాజీ సర్పంచులకు అధికార పగ్గాలు ఇవ్వాలన్న అభ్యర్థనను హైకోర్టు వ్యతిరేకించింది. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్నీ, రాష్ట్ర ప్రభుత్వాన్నీ ఆదేశిస్తూ తీర్పు వెల్లడించింది.

# డీఎస్ఆర్ యాప్‌లతో కష్టాలు..


- పది రోజుల్లో నలుగురు పంచాయతీ కార్యదర్శుల మృతి..
- ఆందోళనలో పంచాయతీ కార్యదర్శులు..
- నిబంధనలు సడలించాలని వేడుకోలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి











పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' అన్నట్టు తయారైంది.ఇప్పటికే అనేక విధులు, సర్వేలతో సతమతమవుతుండగా,ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పేరిట మరోభారం మోపుతున్నది. ఇబ్బందులు ఎదురైనా వెనుకో ముందో సర్వేను చేసేందుకు సెక్రటరీలు సుముఖత చూపుతున్నా.. లబ్ధిదారుల గుర్తింపు మాత్రం ప్రాణసంకటంగా మారింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల వరుస మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం పది రోజుల వ్యవధిలో నలుగురు పంచాయతీ కార్య దర్శులు కృష్ణమూర్తి, చంద్ర మౌళి, సోనాలి, కృష్ణలు మర ణించ డం కార్యదర్శుల సంఘంలో తీవ్ర విషాదాన్ని, ఆగ్రహాన్ని నింపుతోంది. అధికారుల వేధింపులు, ముఖ్యంగా డీఎస్ఆర్ యాప్‌కు సంబంధించిన కఠిన నిబంధనలే ఈ మరణాలకు కారణమని సంఘం నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం రామచంద్ర బంజారా పంచాయతీ కార్యదర్శి సోనాలి మృతి రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. పెనుబల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సోనాలి మరణించడం పట్ల పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఉదయం 8 నుండి 9 గంటలలోపు డీఎస్ఆర్ యాప్‌లో పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న ఫోటోను అప్‌లోడ్ చేయాలనే కఠిన నిబంధన కారణంగానే సోనాలి తొందరగా కార్యాలయానికి చేరుకోవాలనే ప్రయత్నంలో ఈ ప్రమాదానికి గురయ్యారని సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. మంచిర్యాల జిల్లా ఇంధ న్పల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తున్న ఎర్రోజు చంద్రమౌళి పని ఒత్తిడి, మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందుల తోనే గుండెపోటుతో మృతి చెందాడని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం నాయకులు ఆరోపించారు. గుండెపోటుతో మృతి చెందిన చంద్రమౌళికి ప్రభుత్వం నుండి దాదాపు నాలుగు లక్షల రూపా యలు బిల్లులు రావాల్సి ఉందని, ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి, యూనియన్ నాయ కుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో చాలా రోజుల నుండి మానసిక వేదన అనుభవిస్తు న్నాడన్నారు. ఓవైపు పని ఒత్తిడి, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదనతో చంద్రమౌళి మృతి చెందాడని అన్నారు.

### నిబంధనలతో ఇంకెన్ని ప్రాణాలు...?

డీఎస్ఆర్ యాప్, ఉదయం 9 గంటలలోపు ఫోటో నిబంధనలతో కార్యదర్శుల ప్రాణాలు ఇంకెన్ని పోతాయో ఏమో అని ఓ పంచాయతీ కార్యదర్శి వాపోయారు. రెవెన్యూ గ్రామ సభలు పెట్టాలని, ముగ్గు పోసిన ఇందిరమ్మ ఇండ్ల ఫోటోలు పెట్టాలని అధికారుల నుంచి తీవ్ర ఒత్తిళ్లు వస్తున్నాయని కార్యదర్శులు చెబుతున్నారు. నిరంతర ఫోన్ కాల్స్, గడువుల ఒత్తిడి కారణంగా కార్యదర్శులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇదే వారి ఆరోగ్యంపై, భద్రతపై ప్రభావం చూపుతోందని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇటీవల సమయాన్ని సడలించి ఉదయం 11గంటల వరకు ఫోటోలు అప్లోడ్ చేయాలనే నిబంధనలు వచ్చినా డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు, ఆపరేటర్ లు మాత్రం గతంలో ఉన్న సమయానికే ఫోటోలు అప్లోడ్ చేయాలనీ ఆర్డర్ లు వేయడంతో ప్రభుత్వం సడలించిన సమయం అమలులోకి రావడం లేదని పంచాయతీ సెక్రటరీలు ఆందోళన చెందుతున్నారు.

### గ్రామాల పూర్తి భారం కార్యదర్శులపైనే...

రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులు రాత్రనకా.. పగలనకా కష్టపడుతూ గ్రామాలలో పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. పంచాయతీల భారమంతా కార్యదర్శులపైనే పడుతుందని, ప్రభుత్వం నుండి బడ్జెట్ రాకపోయినా గ్రామ పంచాయతీల లో త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వము నుండి ఒత్తిడి వస్తుండడంతో స్వంతంగా డబ్బులు ఖర్చు చేసి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని, గ్రాంట్ ఉన్నప్పటికీ ఆ బిల్లులు మంజూరు కాక పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

### నిబంధనలు సడలించాలి..

ఈ వరుస మరణాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, డీఎస్ఆర్ యాప్ నిబంధనలను సడలించాలని, కార్యదర్శులపై ఉన్న పనిభారం, ఒత్తిడిని తగ్గించాలని, పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం డిమాండ్ చేస్తోంది. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది